## క్లుప్తంగా

### 'పంటల బీమా'ను సద్వినియోగం చేసుకోండి



74 ఉడేగోళంలో 'పొలం పిలుస్తోంది'లో అవగాహన కల్పిస్తున్న ఏడీఏ పద్మజ

**రాయదుర్గంటౌన్:** పంటల బీమా పథకాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఏడీఏ ఎస్.పద్మజ పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని 74 ఉడేగోళంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ప్రస్తుతం ఖరీఫ్ సీజన్‌లో రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, పంటల్లో వ్యాపించే తెగుళ్లు, చీడపీడల యాజమాన్య పద్ధతులపై రైతులకు వివరించారు. రాయితీతో ప్రభుత్వం అందిస్తున్న విత్తనకాయలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. పంటల బీమాను ప్రతి రైతూ చెల్లించి లబ్ధిపొందాలన్నారు. కార్యక్రమంలో ఏఓ అహమ్మద్‌బాషా, ఏఈఓ మనోజ్‌కుమార్, రైతు సేవా సిబ్బంది పాల్గొన్నారు.

### రైతుల సమస్యలపై నిర్లక్ష్యం చేస్తే ఉద్యమాలు

**వజ్రకరూరు:** రైతుల సమస్యలపై ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తే ఉద్యమాలు చేస్తామని ఏపీ కౌలు రైతుల సంఘం నాయకులు హెచ్చరించారు. మంగళవారం మండల పరిధిలోని పొట్టిపాడు గ్రామంలో ఏపీ కౌలు రైతు సంఘం నియోజకవర్గ కార్యదర్శి పెద్దముష్టూరు వెంకటేశ్, ఉరవకొండ మండల నాయకుడు మోపిడి సుంకన్న ఆధ్వర్యంలో కౌలు రైతుల గ్రామ కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా రామాంజనేయులు, ఉపాధ్యక్షుడిగా చిన్నతాయన్న, ప్రధాన కార్యదర్శిగా సుంకన్న, కార్యవర్గ సభ్యులుగా రామాంజినేయులు, గోవిందు, వన్నూరప్ప తదితరులను ఎన్నుకున్నారు.

### పంటల సాగుపై మెలకువలు అవసరం

**విడపనకల్లు:** పంటల సాగుపై మెలకువలు తెలుసుకోవాలని ఏఓ పెన్నయ్య తెలియజేశారు. మంగళవారం మండల పరిధిలోని డొనేకల్లు గ్రామంలో ఏఓ పెన్నయ్య ఆధ్వర్యంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ముందుగా గ్రామ సమీపంలోని మొక్కజొన్న పంటలను పరిశీలించారు. రైతులకు ఎంత మోతాదులో మందులు, ఎరువులు వాడాలో తెలియజేశారు. 25 కేజీలు యురియా దుక్కి సమయంలో వేయాలని, మొక్కజొన్న పెరుగుదల సమయంలో, పూత దశకు వచ్చిన తరువాత 25 కేజీలు యూరియా వేస్తే పంట దిగుబడి బాగుంటుందన్నారు. పంటకు కత్తెర పురుగు వస్తే బెంజోయేట్ 0.4 గ్రాము ఒక లీటర్ నీటిలోకి కలుపుకొని పిచికారీ చేయాలని, పురుగు బెడద ఉండదన్నారు.

### పశువుల దాణాను సద్వినియోగం చేసుకోండి

**వజ్రకరూరు:** రాయితీతో అందిస్తున్న పశువుల దాణాను సద్వినియోగం చేసుకోవాలని పశువైద్యాధికారి కృష్ణమూర్తినాయక్ పిలుపునిచ్చారు. మంగళవారం మండల కేంద్రంలో రైతులకు పశువుల దాణా పంపిణీని ప్రారంభించారు. పశువైద్యాధికారి కృష్ణమూర్తినాయక్ మాట్లాడుతూ రెండు పశువులు, ఒక దూడ, రేషన్‌కార్డు కలిగిన రైతులకు మాత్రమే పశువుల దాణా అందజేయనున్నట్లు తెలిపారు. ప్రస్తుతం మండలానికి 280 బస్తాల దాణా వచ్చిందన్నారు. సర్పంచు మల్లెల జగదీష్, గ్రామ కార్యదర్శి మల్లయ్య, వార్డుసభ్యుడు గురుప్రసాద్, గ్రామపెద్దలు మన్న అనిల్‌కుమార్, ఛాయాపురం మనోహర్, జేవీఓ భద్రునాయక్, వెటర్నరి అసిస్టెంట్‌లు, రైతులు పాల్గొన్నారు.

### రోగులపై నిర్లక్ష్యం తగదు

**కళ్యాణదుర్గం రూరల్:** కళ్యాణదుర్గం ప్రభుత్వాస్పత్రిలో రోగుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించిన ఎఫ్ఎన్ఓపై చర్యలు తీసుకోవాలని సీపీఎం నాయకులు డిమాండ్ చేశారు. మంగళవారం మెడికల్ ఆఫీసర్ ప్రసన్న భారతికి వినతిపత్రం అందించారు. సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు అచ్యుత్ మాట్లాడారు. ఆసుపత్రికి నిత్యం వందలాది మంది రోగులు వస్తారని, వైద్య సేవలు సక్రమంగా అందించకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించడం సరికాదన్నారు.

### డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలని ధర్నా



తహసీల్దార్‌కు వినతిపత్రం సమర్పిస్తున్న విద్యార్థులు

**కణేకల్లు:** కణేకల్లులో డిగ్రీ కాలేజీ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ విద్యార్థులు తహసీల్దార్ కార్యాలయం ఎదుట మంగళవారం ధర్నా చేశారు. స్థానిక ప్రభుత్వ జూనియర్ కాలేజీ నుంచి తహసీల్దార్ కార్యాలయం వరకు పీడీఎస్‌యూ ఆధ్వర్యంలో విద్యార్థులు ర్యాలీ చేశారు. పీడీఎస్‌యూ జిల్లా ప్రధాన కార్యదర్శి వీరేంద్రప్రసాద్, ఉపాధ్యక్షుడు మల్లెల ప్రసాద్ మాట్లాడారు. కణేకల్లు మండలంలో వెయ్యి మందికి పైగా విద్యార్థులు డిగ్రీ చదువుల కోసం ఉరవకొండ, రాయదుర్గం, కళ్యాణదుర్గం పట్టణాలకెళ్తున్నారన్నారు. రాకపోకలకు సరైన సౌకర్యం లేక చాలా మంది డిగ్రీ చదవకుండా మానేస్తున్నారన్నారు. దీనిపై ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు దృష్టికి తీసుకెళ్లినా ఫలితంలేకపోయిందన్నారు. అనంతరం తహసీల్దార్ బ్రహ్మయ్యకు విద్యార్థులు వినతిపత్రం అందించారు. పీడీఎస్‌యూ నాయకులు బాబా ఫకృద్దీన్, మహీంద్రా, శర్మాస్, వన్నూరుస్వామి, ఏకాంత్,సురేష్, వినయ్ పాల్గొన్నారు.



వైఎస్సార్‌సీపీ విస్తృతస్థాయి సమావేశానికి హాజరైన నాయకులు, కార్యకర్తలు



మాట్లాడుతున్న వైఎస్సార్‌సీపీ పార్లమెంట్ అబ్జర్వర్ నరేష్ కుమార్ రెడ్డి, చిత్రంలో అనంత, రంగయ్య తదితరులు

# లోకేష్ రాజ్యాంగం కుదరదు

- రీకాల్ చంద్రబాబు మేనిఫెస్టో ప్రతి ఇంటికీ చేరాలి
- ప్రశ్నిస్తే అక్రమ కేసులతో భయపెడతారా?
- పార్టీ జిల్లా అధ్యక్షుడు అనంత, సమన్వయకర్త తలారి రంగయ్య

**కళ్యాణదుర్గం:** కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అంబేడ్కర్ రాజ్యాంగం కాకుండా లోకేష్ రాజ్యాంగాన్ని అమలు చేస్తామంటే కుదరదని వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు అనంత వెంకట్రామిరెడ్డి హెచ్చరించారు.మంగళవారం శ్రీనివాస కళ్యాణ మంటపంలో కళ్యాణదుర్గంలో వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ సమన్వయకర్త డాక్టర్ తలారి రంగయ్య ఆధ్వర్యంలో పార్టీ విస్తృత స్థాయి సమావేశం జరిగింది. జిల్లా అధ్యక్షుడు అనంత, పార్టీ పార్లమెంట్ అబ్జర్వర్ నరేష్‌కుమార్ రెడ్డి, సమన్వయకర్త డాక్టర్ తలారి రంగయ్య, పార్టీ రాష్ట్ర కార్యదర్శి తిప్పేస్వామి, పార్టీ నేత మాదినేని ఉమా మహేశ్వర నాయుడు హాజరై మాట్లాడారు.

**సూపర్ సిక్స్ హామీలు బుట్టదాఖలు..**

అనంతరం పార్టీ పార్లమెంట్ అబ్జర్వర్ నరేష్‌కుమార్ రెడ్డి, పార్టీ రాష్ట్ర కార్యదర్శి తిప్పేస్వామి, పార్టీ నేత మాదినేని ఉమా మహేశ్వర నాయుడు మాట్లాడారు. చంద్రబాబు సూపర్‌సిక్స్ హామీలు బుట్టదాఖలయ్యాయన్నారు. నియోజకవర్గంలో 114 చెరువులకు నీరిస్తామని చెప్పి ఇప్పటికీ గంప మట్టి కూడా ఎత్తలేకపోయారని విమర్శించారు. కళ్యాణదుర్గం అభివృద్ధికి తాము ఏనాడూ అడ్డుకాదన్నారు. అనంతరం వైఎస్సార్‌సీపీ చేపట్టిన రీకాలింగ్ చంద్రబాబూ మేనిఫెస్టో పోస్టర్లను వారు ఆవిష్కరించారు. అదేవిధంగా రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన బోయలపల్లి వైఎస్సార్‌సీపీ సర్పంచు దుర గమ్మ భర్త హనుమంతరాయుడుకు పార్టీ సమావేశంలో శ్రద్ధాంజలి ఘటించారు. సమావేశంలో మున్సిపల్ చైర్మన్ రాజ్‌కుమార్, జెడ్పీటీసీలు బొమ్మన్న, గుద్దెళ్ల నాగరాజు, ఎంపీపీలు మారుతమ్మ, భీమేష్, సోమనాథ్‌రెడ్డి, నాగరాజు, చంద్రశేఖర్‌రెడ్డి, వివిధ విభాగాల రాష్ట్ర కార్యదర్శులు తలారి వెంకటేశులు, రామాంజినేయులు, జిల్లా అధ్యక్షులు బొమ్మయ్య, సంధ్యారాణి, పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు గంగాధరప్ప, జిల్లా కార్యదర్శులు ములకనూరు తిమ్మరాయుడు, యర్రంపల్లి కృష్ణమూర్తి, నీలకంఠరప్ప, వన్నూర్‌రెడ్డి, తలారి సత్తి, గోపారం శ్రీనివాసులు, ఆనంద్ చౌదరి, మున్సిపల్ విభాగం కన్వీనర్ ఐ.సుధీర్, వివిధ మండలాల పార్టీ కన్వీనర్లు గొల్ల సూరి, జేకే రాయుడు, చంద్రశేఖర్‌రెడ్డి, గొల్ల హనుమంతరాయుడు, వెంకటప్ప, ఎంఎస్ హనుమంతరాయుడు, వివిధ అనుబంధ సంఘాల తాలూకా అధ్యక్షులు చరణ్, నాగలక్ష్మి, అభిలాష్‌రెడ్డి, విజయ్, తిప్పేస్వామి, అజయ్, సుధాకర్, మురళి, కిరణ్, షేక్షావలి, పాతలింగ, ఖాసీంఖాన్, కె.శ్రీనివాసులు, సునీత, రామాంజినేయులు, ప్రదీప్, మద్రిస్వామి, ఈరన్న, బాబు, మాజీ మార్కెట్ యార్డు చైర్మన్, వైస్ చైర్మన్లు బిక్కి నాగలక్ష్మి, రామచంద్ర, రామ్మోహన్, నాయకులు చందన శివాజీ, ప్రియాంక, కృష్ణారెడ్డి, కామక్కపల్లి, పరంధామరెడ్డి, గోపాల్‌రెడ్డిలతో పాటు ఆయా మండలాల సర్పంచులు, ఎంపీటీసీలు, వైస్ ఎంపీపీలు, కౌన్సిలర్లు, పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో హాజరయ్యారు.

**కూటమి మోసాలు తెలియజేయండి..**



మాట్లాడుతున్న పార్టీ జిల్లా అధ్యక్షుడు అనంత

జిల్లా అధ్యక్షుడు అనంత మాట్లాడుతూ ప్రస్తుతం కూటమి ప్రభుత్వానికి ప్రశ్నిస్తే అక్రమ కేసులు పెడుతున్నారని, ఎవ్వరూ భయపడాల్సిన అవసరం లేదన్నారు. టీడీపీ నేతలతో సహా అన్యాయంగా కేసులు నమోదు చేస్తున్న పోలీసులపైనా కేసులు పెట్టేందుకు వెనుకాడబోమన్నారు. జిల్లాలోని అన్ని నియోజకవర్గాల్లో వేల సంఖ్యలో బెల్టుషాపులు వెలిశాయన్నారు. 10 ఏళ్ల చిన్నారులతో పాటు మహిళలను సైతం మద్యం వైపు కూటమి ప్రభుత్వం ప్రోత్సహిస్తుందని విమర్శించారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం ప్రజా సంక్షేమం కోసం పాటుపడితే కూటమి నేతలు అవినీతిలో పోటీ పడుతున్నారని ఎద్దేవా చేశారు. హామీలిచ్చి అధికారంలోకొచ్చిన తర్వాత విస్మరించడం చంద్రబాబుకు అలవాటేనని అనంత విమర్శించారు. 2014లో అనేక అలవిగాని హామీలిచ్చి, వాటిని పట్టించుకోలేదన్నారు. ఎన్నికల హామీలు అమలు చేసే వరకు వైఎస్సార్‌సీపీ పోరాటం చేస్తుందన్నారు. మండల స్థాయిలో కూడా రీ కాల్ చంద్రబాబు మేనిఫెస్టోను చేపట్టాలని చెప్పారు. ప్రతి ఇంటికీ వెళ్లి కూటమి ప్రభుత్వ మోసాలను తెలియజేయాలన్నారు.

**హంద్రీనీవా నీటి ఏమైంది?**

కళ్యాణదుర్గానికి హంద్రీనీవా నీరు తెస్తామన్న హామీ ఏమైందని, ఏడాది గడిచినా మాటలతోనే కాలం వెళ్లబుచ్చుతున్నారని అనంత విమర్శించారు. ఆర్డీటీ పరిరక్షణ కోసం మాజీ ఎంపీ తలారి రంగయ్య పాదయాత్ర చేస్తే కూటమి నేతలు ఎద్దేవా చేశారన్నారు. పాదయాత్ర ముగిసేలోపే ఎఫ్‌సీఆర్ఏ రెన్యూవల్ వస్తుందని గొప్పలు చెప్పిన కూటమి నేతలు..పాదయాత్ర ముగిసి రెండువారాలు కావస్తున్నా దాని గురించి పట్టించుకోలేదన్నారు. కష్టపడి పనిచేసే కార్యకర్తలకు వైఎస్సార్‌సీపీ అండగా ఉంటుందన్నారు.

**సున్నాలు మార్చి స్కాంలు చేసే ఘనత అమిలినేనిది..**





మాట్లాడుతున్న సమన్వయకర్త తలారి రంగయ్య

సున్నాలు మార్చి స్కాంలు చేసే ఘనత టీడీపీ ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబుదని వైఎస్సార్‌సీపీ కళ్యాణదుర్గం సమన్వయకర్త డాక్టర్ తలారి రంగయ్య విమర్శించారు. పార్టీ విస్తృత స్థాయి సమావేశంలో ఆయన మాట్లాడారు. సార్వత్రిక ఎన్నికలకు ముందు కూటమి నేతలు ప్రజలకు ఇచ్చిన హామీలను గుర్తు తెచ్చుకోవాలన్నారు. టీడీపీ నేతలు ప్రజలను అతి సులభంగా మోసం చేస్తూ ప్రజాధనాన్ని లూటీ చేస్తున్నారని విమర్శించారు. రూ.100 పెట్టుబడితో సున్నాలు మార్చి ఈ స్టాంప్‌ల కుంభకోణంలో రూ.లక్షలు ఆదాయం గడించారని ఆరోపించారు. కళ్యాణదుర్గంలో ఈ స్టాంప్‌ల కుంభకోణంలో వందల కోట్లకు పడగలెత్తిన ఎమ్మెల్యే పై ప్రస్తుతం టీడీపీ నేతలే అవమానంగా భరిస్తున్నారన్నారు. నియోజకవర్గంలో ఎమ్మెల్యే దోచుకు తింటున్నారన్నారు. మద్యం వ్యాపారంలో కళ్యాణి వైన్స్ పేరుతో అడ్డగోలుగా ధరలు పెంచి సామాన్యుల నడ్డి విరుస్తున్నారని దుయ్యబట్టారు. ఆర్డీటీ కోసం పాదయాత్ర చేసిన సమయంలో నిస్సిగ్గుగా ఎమ్మెల్యే మాట్లాడిన మాటలపై మండిపడ్డారు. ఆర్డీటీ లేకపోతే ఈ ప్రాంతంలోని పేదల బతుకులు ఎండిపోతాయని గుర్తుచేశారు. కళ్యాణదుర్గం ప్రజలపై ఎంతో విశ్వాసం ఉందన్నారు. తాను ప్రతిపక్షంలో ఉన్నా కార్యకర్తకు ఏ చిన్న కష్టం వచ్చినా అండగా ఉంటానని భరోసా కల్పించారు. గ్రామ గ్రామానా చంద్రబాబు మోసాలపై క్యూఆర్ కోడ్ రూపంలో ప్రజలకు తెలియజేయాలని సూచించారు.

## రెడ్ల సంక్షేమం కోసం కృషి



రెడ్డి సంక్షేమ సంఘం నూతన కమిటీ అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, కార్యవర్గసభ్యులు

**కణేకల్లు:** రెడ్ల సంక్షేమానికి కృషి చేస్తామని కణేకల్లు పట్టణ రెడ్డి సంక్షేమ సంఘం నూతన అధ్యక్షుడు పి.హరిప్రసాద్‌రెడ్డి తెలిపారు. మంగళవారం స్థానిక ప్రసాద్‌రెడ్డి ఫంక్షన్‌హాలులో రెడ్ల సంఘం మహాజన సభ కార్యక్రమం జరిగింది. తొలుత సాంస్కృతిక కార్యక్రమం జరిగింది. చిన్నారి దీపిక చేసిన భరతనాట్యం ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంది. సీనియర్ సిటిజన్లు కేశవరెడ్డి దంపతులు, చెన్నారెడ్డి దంపతులను రెడ్ల సంఘం నాయకులు సన్మానించారు. అనంతరం నూతన కమిటీని అందరూ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కణేకల్లు పట్టణ రెడ్డి సంక్షేమ సంఘం గౌరవ అధ్యక్షులుగా అయోధ్య రామిరెడ్డి, జి.సత్యనారాయణరెడ్డిని ఎన్నుకున్నారు. సంఘం అధ్యక్షుడిగా పి.హరిప్రసాద్‌రెడ్డి, ఉపాధ్యక్షులుగా ఆదిసద్గురు చంద్రశేఖర్ రెడ్డి, వై.చంద్రమోహన్‌రెడ్డి, కొత్తపల్లి నరసింహారెడ్డి, కార్యదర్శిగా పి.రామ్మోహన్‌రెడ్డి, సహాయ కార్యదర్శిగా టీ.శేషారెడ్డి, కోశాధికారిగా కృష్ణారెడ్డిని ఎన్నుకున్నారు. క్రియాశీలక సభ్యులుగా గాంధీ, టీ.కేశవరెడ్డి, జి.రామకృష్ణారెడ్డి, శ్రీరాములు, ఆనంద్‌లను ఎన్నుకున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

## సంక్షిప్త సమాచారం

### పిల్లల సంరక్షణపై అవగాహన కల్పించండి



అంగన్‌వాడీ సిబ్బందికి పుస్తకాలు పంపిణీ చేస్తున్న సీడీపీఓ లక్ష్మీప్రసన్న

**కళ్యాణదుర్గం రూరల్:** అంగన్‌వాడీ సెంటర్‌కు వచ్చే పిల్లలను జాగ్రత్తగా చూసుకోవాలని సీడీపీఓ లక్ష్మీ ప్రసన్న తెలియజేశారు. మంగళవారం పట్టణంలోని స్త్రీ శిశు సంక్షేమ శాఖ కార్యాలయంలో అంగన్‌వాడీ సిబ్బందితో సమావేశం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో మండల పరిధిలోని అంగన్‌వాడీ సెంటర్లకు వంట పరికరాలు, ప్రీస్కూల్‌లో నవ చేతన ప్రీస్కూల్ బుక్స్ పంపిణీ చేశారు. అనంతరం సీడీపీఓ లక్ష్మీపసన్న మాట్లాడుతూ క్షేత్ర స్థాయిలో అంగన్‌వాడీ సిబ్బంది చిన్న పిల్లల సంరక్షణపై తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలన్నారు. కార్యక్రమంలో బ్రహ్మసముద్రం, కళ్యాణదుర్గం రూరల్, అర్బన్, వేపులపర్తి సెంటర్ల అంగన్‌వాడీ సిబ్బంది పాల్గొన్నారు.

### పీర్ల గుండంలోకి పచ్చని చెట్లు నరికి వేయొద్దు

**కూడేరు:** పీర్ల గుండంలోకి ఎవరూ పచ్చని చెట్లు నరికి వేయొద్దని జాగృతి ఫౌండేషన్ ప్రతినిధులు ప్రజలకు సూచించారు. మంగళవారం కొర్రకోడులో పచ్చని చెట్లు నరకడం ద్వారా కలిగే అనర్థాలపై ప్రజలకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.

### మొహర్రం వేడుకలకు అనుమతి తప్పనిసరి

**గుమ్మఘట్ట:** కులమతాలకతీతంగా జరుపుకునే మొహర్రం పండుగకు పోలీసుల అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలని ఎస్ఐ ఈశ్వరయ్య తెలిపారు. గ్రామాల్లో ఎలాంటి గొడవలు జరగకుండా మొహ్రరం వేడుకలు ప్రశాంతంగా జరుపుకోవాలని సూచించారు.

### సమావేశానికి తరలిరండి..

**విడపనకల్లు:** ఉరవకొండ పట్టణం వీరశైవ కల్యాణ మంటపంలో బుధవారం వైఎస్సార్‌సీపీ విస్తృత స్థాయి సమావేశం ఉంటుందని పార్టీ మండల కన్వీనర్ రమేష్, ఎంపీపీ పుష్పావతి, మాజీ జెడ్పీటీసీ తిప్పయ్య, జిల్లా నాయకులు భరత్‌రెడ్డి, కరణం భీంరెడ్డి, ఎస్సీసెల్ నాయకులు సుంకన్న మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. సమావేశానికి మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సతీష్‌రెడ్డి, పార్లమెంట్ ఇన్‌చార్జ్ నరేష్, జిల్లా అధ్యక్షుడు అనంత వెంకట్రామిరెడ్డి, యువనేత ప్రణయ్ రెడ్డి హాజరవుతారన్నారు.

### ఆశాకార్యకర్త పోస్టు భర్తీకి నేడు ఇంటర్వ్యూ

**గుమ్మఘట్ట:** మండల కేంద్రంలోని పీహెచ్‌సీ కేంద్రంలో ఆశావర్కర్ పోస్టు భర్తీకి బుధవారం ఇంటర్వ్యూ ఉంటుందని పీహెచ్‌సీ వైద్యులు రమేష్ ఓ ప్రకటనలో తెలిపారు. కోనాపురం గ్రామంలో ఖాళీగా ఉన్న ఆశా కార్యకర్త పోస్టుకు 10 దరఖాస్తులు వచ్చాయన్నారు. విలేజ్ హెల్త్ న్యూట్రీషన్ డే కమిటీ ద్వారా నియామకం చేపడుతున్నట్లు ఆయన తెలిపారు.

### 200 రోజుల పనిదినాలు కల్పించాలి

**కూడేరు:** కూలీలకు 200 రోజులు పని దినాలు కల్పించాలని సీపీఎం అనుబంధ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కృష్ణమూర్తి డిమాండ్‌చేశారు. మంగళవారం కూడేరులో ఉపాధి హామీ ఇంజనీర్ రాజేష్‌ను కలిసి వివిధ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని అందించారు. జాబ్ కార్డు కలిగి ఉండి పని అడిగిన ప్రతి కూలీకి పని కల్పించాలన్నారు. పనుల వద్ద కూలీలకు మౌలిక వసతులు కల్పించాలన్నారు. కార్యక్రమంలో దివ్యాంగుల హక్కుల వేదిక జిల్లా కార్యదర్శి రామయ్య, వ్యకాసం మండల నాయకులు కరీంసాబ్, రాధాకృష్ణ, రైతు సంఘం నేతలు వెంకటేశులు, వీరప్ప తదితరులు పాల్గొన్నారు.

### నిబంధనల మేరకు పని చేస్తే దిన కూలీ

**కూడేరు:** నిబంధన మేరకు ఉపాధి పనులు నాణ్యతగా చేస్తే దిన కూలీ రూ.300 వర్తిస్తుందని ఎంపీడీఓ కుళ్లాయిస్వామి తెలిపారు. మంగళవారం కూడేరులో చెక్ డ్యాంలో చేపడుతున్న పూడిక తీత పనులను ఎంపీడీఓ పరిశీలించారు. కూలీలతో మాట్లాడి, సమస్యలు అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో ఏపీఓ పోలేరయ్య, టెక్నికల్ అసిస్టెంట్, ఫీల్డ్ అసిస్టెంట్ తదితరులు పాల్గొన్నారు.

### డెంగీ రహిత సమాజాన్ని నిర్మిద్దాం

**వజ్రకరూరు:** డెంగీ రహిత సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని వైద్యాధికారులు పిలుపునిచ్చారు. మంగళవారం స్థానిక ప్రభుత్వాస్పత్రిలో జాతీయ డెంగీ మాసోత్సవాలు నిర్వహించారు. స్థానిక ప్రభుత్వాస్పత్రి నుంచి మెయిన్‌రోడ్ మీదుగా మాసోత్సవ ర్యాలీ నిర్వహించారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వైద్యులు మాట్లాడారు. వైద్యాధికా రులు పవన్‌కుమార్‌రెడ్డి, మల్లికార్జునరెడ్డి, సీహెచ్‌ఓ ఓలక్ష్మీదేవి, ఎంపీహెచ్‌ఈఓ గురుప్ర సాద్, సూపర్‌వైజర్ నాగశంకర్, హెల్త్‌అసిస్టెంట్‌లు నాగరాజు, సంపత్‌కుమార్, ల్యాబ్ టెక్నీషియన్ లలిత, వైద్యసిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఘనంగా మెట్టు గోవిందరెడ్డి జన్మదిన వేడుకలు



రాయదుర్గంలో కేక్‌కట్ చేసి మెట్టు గోవిందరెడ్డి జన్మదిన వేడుకలను జరుపుకున్న దృశ్యం



ఉద్దేహాళ్‌లో మెట్టు గోవిందరెడ్డి జన్మదిన వేడుకలు నిర్వహిస్తున్న దృశ్యం

**డి హీరేహాళ్ (రాయదుర్గం):** వైఎస్సార్ సీపీ సమన్వయకర్త, మాజీ ఎమ్మెల్యే మెట్టు గోవిందరెడ్డి జన్మదిన వేడుకలను పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. డి హీరేహాళ్ మండల కేంద్రంతో పాటు గ్రామాల్లో కేక్ కట్ చేశారు. ఆయా గ్రామాల్లోని పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**కణేకల్లు:** వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త మెట్టు గోవిందరెడ్డి జన్మదిన వేడుకలను నాయకులు, కార్యకర్తలు మంగళవారం ఘనంగా జరుపుకున్నారు. స్థానిక వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో నిర్వహించిన వేడుకల్లో మండల కన్వీనర్ పాటిల్ బ్రహ్మానందరెడ్డి, జెడ్పీ సభ్యురాలు డి.పద్మావతి, వైఎస్సార్‌సీపీ జిల్లా ఉపాధ్యక్షులు మారెంపల్లి మారెన్న, రాయదుర్గం నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ మహిళా విభాగం అధ్యక్షులు ఉషారాణి, నియోజకవర్గ వాణిజ్య విభాగం అధ్యక్షుడు ఆర్కే బద్రీ, పంచాయతీరాజ్ విభాగం జిల్లా ప్రధాన కార్యదర్శి ఆదిసద్గురు చంద్రశేఖర్‌రెడ్డి, బీసీ సెల్ ఉపాధ్యక్షులు హల్లి నాగరాజు, వేమన, సర్పంచులు కోళకుర్తి భాస్కర్‌రెడ్డి, పూజారి రామాంజనేయులు, హనుమంతప్ప, ఎంపీటీసీ గోపాల్, మాజీ మండల కన్వీనర్ ఆలూరు చిక్కణ్ణ, నాయకులు సంగప్ప, సుదర్శన్‌రెడ్డి, రామకృష్ణ, చిన్న సర్కస్, రామ్మోహన్‌రెడ్డి, చిక్కణ్ణ, గోవర్ధన్‌రెడ్డి, ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

**రాయదుర్గంటౌన్:** పట్టణంలోని మెట్టు క్యాంపు కార్యాలయంలో వైఎస్సార్‌సీపీ పట్టణ కన్వీనర్ మేకల శ్రీనివాసులు, మండల కన్వీనర్ రామాంజనేయులు ఆధ్వర్యంలో సమన్వయకర్త మెట్టు గోవిందరెడ్డి జన్మదిన వేడుకలు మంగళవారం నిర్వహించారు. కార్యక్రమంలో చేనేత విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పోరాళ్ల శివకుమార్, గ్రీవెన్స్ సెల్ జిల్లా విభాగం నాయకుడు మురళీమోహన్‌రెడ్డి, కౌన్సిలర్లు పోరాళ్ల గోవిందరాజులు, ఐనాపురం మంజునాథ, పట్టణ యూత్ అధ్యక్షుడు అరవింద్ బాబు, జిల్లా మైనారిటీ విభాగం ప్రధాన ప్రధాన కార్యదర్శి బషీర్ అహ్మద్, మున్సిపల్ కోఆప్షన్ సభ్యుడు శ్రీనివాసులు, వార్డు ఇన్‌చార్జ్‌లు గౌని శ్రీరామిరెడ్డి, రామాంజనేయులు, దివాకర్, నిజాముద్దీన్, పట్టణ ప్రధాన కార్యదర్శి ప్రహ్లాద, ప్రచార కార్యదర్శి తిప్పేస్వామి, కార్యవర్గ సభ్యుడు ఆనంద్, మండల ప్రధాన కార్యదర్శులు రుద్రముణి, జయణ్ణ, నాయకులు గోపాల్, హరినాథనాయక్, లక్ష్మీనారాయణ, రామాంజి, శివ, రామాంజనేయులు, స్వామినాయక్, వీరచిక్కణ్ణ, ఉడేగోళం మంజు, రామప్ప పాల్గొన్నారు.

**బొమ్మనహాళ్:** రాయదుర్గం వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త మెట్టు గోవిందరెడ్డి జన్మదిన వేడుకలు ఉద్దేహాళ్ గ్రామంలో మంగళవారం నిర్వహించారు. స్థానిక వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు ఆధ్వర్యంలో కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ రామాంజనేయులు, పంచాయతీ రాజ్ జిల్లా ఉపాధ్యక్షులు వెంకటాక్షి పతిరెడ్డి, వైస్ ఎంపీపీ రమేష్, సర్పంచ్‌లు పరమేశ్వర, కోటేశ్వరరెడ్డి, కృష్ణ, ఆంజనేయులు, తిప్పేస్వామి, నాయకులు ఎంసీహెచ్ రాజ్‌కుమార్, పయ్యావుల సత్యన్న, లోకేష్, కోటేశ్వరరెడ్డి, ప్రసాద్‌రెడ్డి, విశ్వనాథ్‌రెడ్డి, వన్నూరుస్వామి, లక్ష్మీనారాయణ, రామకృష్ణ, వెంకటేశులు, రామాంజి, డాక్టర్ బసప్ప, శీన, దేవన్న, తిరుమలరెడ్డి, జగన్, వన్నూరుస్వామి, శేషు పాల్గొన్నారు.

### చాబాలలో చోరీ

**వజ్రకరూరు:** మండలంలోని చాబాల గ్రామంలో మంగళవారం ఉదయం పట్టపగలే చోరీ జరిగింది. జేసీబీ కమీషన్ ఏజెంట్‌గా పనిచేస్తున్న గ్రామానికి చెందిన కురుబ లింగమూర్తి మంగళవారం ఉదయం పనిపై బయటకు వెళ్లాడు. అనంతరం కుటుంబసభ్యులు కూడా ఇంటికి తాళం వేసి పొలం వద్దకు వెళ్లారు. ఆ సమయంలో తాళం బద్దలుగొట్టి లోపలకు ప్రవేశించిన దుండగులు బీరువాలోని రూ.71,500 నగదు అపహరించారు. కొన్ని గంటల తర్వాత ఇంటికి చేరుకున్న లింగమూర్తి.. తాళం బద్దలుగొట్టిన విషయాన్ని గుర్తించి, లోపలకు వెళ్లి పరిశీలించాడు. బీరువాలోని నగదు కనిపించకపోవడంతో చోరీ జరిగినట్లుగా నిర్ధారించుకుని పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఘటనపై కేసు నమోదు చేసి, దర్యాప్తు చేపట్టినట్లు పోలీసులు తెలిపారు.

### నేడు మంత్రి పర్యటన

**కూడేరు:** మండల పరిధిలోని జయపురం గ్రామంలో బుధవారం 10 గంటలకు రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ పర్యటించనున్నట్లు అధికార వర్గాలు మంగళవారం ఓ ప్రకటనలో తెలిపాయి.

## ప్రారంభమైన మొహర్రం సందడి



ఉరవకొండలో కొలువు తీరిన లాల్‌స్వామి పీర్లు



రాయదుర్గంలో కొలువుదీరిన పీర్లు

**రాయదుర్గంటౌన్:** రాయదుర్గంలో మొహ్రరం వేడుకలు ప్రారంభమయ్యాయి. ఉచ్చుబాయి, గొందిబావిలోని పెద్దపీర్లు, బళ్లారి రోడ్డులోని చమ్మా మకాన్, ఆత్మకూరు వీధిలోని నింబూసా, లడ్డు పీర్ల మకాన్ తదితర ప్రాంతాల్లోని చావిడిల్లో పీర్లు కొలువుదీరాయి. మొహ్రరం వేడుకల్లో భాగంగా నాల్గో రోజు మంగళవారం నుంచి పట్టణంలోని వివిధ ప్రాంతాల్లోని పీర్ల చావిడిల్లో పీర్లను నిలిపారు. ముజావర్లు పీర్లను అలంకరించి ప్రత్యేక ఫాతెహా కార్యక్రమం నిర్వహించారు. 6న పానకాల సమర్పణ, పెద్ద సరిగెత్తు, 7న పట్టణంలోని కోటలో పీర్ల ఊరేగింపు, జలధి కార్యక్రమాలు జరుగుతాయి.

**మతసామరస్యానికి ప్రతీక లాల్‌స్వామి పీర్లు**

**ఉరవకొండ:** ఉరవకొండలోని లాల్‌స్వామి పీర్లు మతసామరస్యానికి ప్రతీకగా నిలుస్తాయి. స్థానిక నాల్గో వార్డు లో కొలువుదీరిన పీర్ల చావిడిలో మంగళవారం పీర్లను నిర్వాహకులు కొలువు తీర్చారు. లాల్‌స్వామి పీర్లకు ఎంతో విశిష్టత కలిగి ఉండటంతో భక్తులు పెద్ద సరిగెత్తుకు భారీగా తరలివస్తుంటారు.

**మొహర్రం ఉత్సవాలకు అనుమతి తీసుకోవాలి**

**బొమ్మనహాళ్:** మొహర్రం ఉత్సవాలకు పోలీసుల అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలని ఎస్ఐ నబీరసూల్ తెలిపారు. మంగళవారం పీర్ల పండుగ నిర్వహణపై గోవిందవాడ గ్రామంలో నిర్వాహకులతో సమావేశం ఏర్పాటు చేశారు. గ్రామాల్లో పీర్ల పండుగకు అనుమతి తీసుకోవాలన్నారు. పీర్ల చావిడీల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలన్నారు. ఎలాంటి అల్లర్లు, గొడవలు జరగకుండా చూసుకోవాల్సిన బాధ్యత నిర్వాహకులదేనన్నారు.

### తేనీటి విందుకు హాజరైన అనంత



పార్టీ నేత ఉమా ఇంట్లో పార్టీ జిల్లా అధ్యక్షుడు అనంత, పార్టీ పార్లమెంట్ అబ్జర్వర్ నరేష్‌కుమార్‌రెడ్డి

**కళ్యాణదుర్గం:** నియోజకవర్గ నేత మాదినేని ఉమామహేశ్వర నాయుడు ఇంట్లో ఏర్పాటు చేసిన తేనీటి విందుకు వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు అనంత వెంకట్రామిరెడ్డి, పార్టీ పార్లమెంట్ అబ్జర్వర్ నరేష్‌కుమార్ రెడ్డి హాజరయ్యారు. మంగళవారం పార్టీ కార్యక్రమానికి హాజరైన వారు పార్టీ నేత ఉమా ఆహ్వానం మేరకు తేనేటి విందుకు హాజరయ్యారు. ఉమా తన కుటుంబ సభ్యులను పరిచయం చేశారు. అనంతరం కొద్దిసేపు స్థానిక రాజకీయంపై చర్చించారు. పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి ములకనూరు తిమ్మరాయుడు, మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ దొడగట్ట నారా యణ, మాజీ ఎంపీపీ కొల్లప్ప, జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి తలారి సత్తి, జిల్లా కార్యదర్శి ఆనంద్, సర్పంచులు బాబు, గంగాధర్, నాయకులు మల్లి, దాదా, నరేష్, తంజిల్ బాషా, వేణు, మంజు, అనిల్ పాల్గొన్నారు.

### అధినేతను కలిసిన మెట్టు విశ్వ



వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని కలిసిన మెట్టు విశ్వ

**రాయదుర్గంటౌన్:** వైఎస్సార్ సీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని తాడేపల్లిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో సమన్వయకర్త మెట్టు గోవిందరెడ్డి తనయుడు మెట్టు విశ్వనాథరెడ్డి మంగళవారం కలిశారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని రాజకీయ విషయాలపై కాసేపు మాట్లాడినట్లు చెప్పారు. యువజన విభాగం, సోషల్ మీడియా ఆధ్వర్యంలో పార్టీ పటిష్టతపై అధినేత పలు సూచనలు చేసినట్లు తెలిపారు.

### ఘనంగా అంతర్జాతీయ డాక్టర్స్ డే



ఉత్తమ వైద్యులను సత్కరిస్తున్న 'లయన్స్' సభ్యులు

**ఉరవకొండ:** స్థానిక లయన్స్ క్లబ్ ఆవరణలో అంతర్జాతీయ డాక్టర్స్ డేను పురస్కరించుకొని లయన్స్ క్లబ్ సభ్యులు ఉత్తమ సేవలందించిన పలువురు డాక్టర్లను మంగళవారం సత్కరించారు. ఉరవకొండ ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యాధికారులు డాక్టర్ గంగాధర్, డాక్టర్ అర్జున్, డాక్టర్ హర్షవర్ధన్‌లను సత్కరించారు. లయన్స్ క్లబ్ సభ్యులు లక్ష్మీనారాయణ, వేదమూర్తి, హర్షవర్ధన్ మాట్లాడుతూ వైద్య వృత్తి ఎంతో గొప్పదని, సమాజంలో కన్పించే దేవుడు వైద్యుడే అని కొనియాడారు. కార్యక్రమంలో క్లబ్ సభ్యులు గణేష్ బాబు, ప్రభాకర్ నాయుడు, సప్తగిరి మల్లికార్జున, సూర్యనారాయణ, కొమ్మసాని బాలచంద్ర, జయకృష్ణ, నాగేశ్వరావు, జీకె శ్రీధర్, మల్లికార్జున, నజీర్, జాబీర్‌చ, గంగాధర్, శ్రీరాములు పాల్గొన్నారు.

### ధాన్యం డబ్బులు ఇవ్వండి



ఉద్దేహాళ్‌లో ఆందోళన చేస్తున్న రైతులు

**బొమ్మనహాళ్:** మద్దతు ధర పేరుతో రాష్ట్ర ప్రభుత్వం రైతుల వద్ద నుంచి కొనుగోలు చేసిన ధాన్యం డబ్బులు వెంటనే చెల్లించాలని సీపీఐ తాలుకా కార్యదర్శి నాగార్జున డిమాండ్ చేశారు. మంగళవారం ఉద్దేహాళ్ సహకార సొసైటీ వద్ద బాధిత రైతుల తో కలిసి ఆందోళన చేశారు. ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం రైతుల దగ్గర నుంచి ధాన్యం కొనుగోలు చేసి, 24 గంటల్లోపు రైతు ఖాతాల్లో నగదు జమ చేస్తామంటూ గొప్పలు చెప్పారన్నారు. ధాన్యం కొనుగోలు చేసి రెండు నెలలవుతున్నా ఇప్పటి వరకూ రైతు ఖాతాల్లోకి నగదు జమ కాలేదన్నారు. బొమ్మనహాళ్, కణేకల్లు మండలాల నుంచి 363 మంది రైతులకు రూ. 8.59 కోట్లు చెల్లించాల్సి ఉందన్నారు. రైతులు అప్పు చేసి పంటలు సాగు చేశారని, ప్రభుత్వం కొనుగోలు చేసిన ధాన్యానికి డబ్బులు ఇవ్వకపోతే అప్పు ఎలా తీర్చాలన్నారు. వ్యవసాయ కార్మిక సంఘం తేజ, రైతులు పెద్దిరెడ్డి, రామాంజనేయులు, ఆనంద్, ఉపేంద్ర, బసవరాజు, సుధాకర్, వన్నూరుస్వామి, తిమ్మప్ప, లింగారెడ్డి, ఆంజనేయులు పాల్గొన్నారు.